నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అన్నమయ్య
శుక్రవారం | 18 జూలై 2025
పేజీలు 8







# ఏడు కొండలవాడా... చూస్తూ.. ఉండిపోవాలా?

## -మరోసారి తెరపైకి తాళ్లపాక చెరువు కబ్జా

## -తాళ్లపాక యువతలో అంతర్మథనం

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్:**
తాళ్లపాక చెరువులో అతి పురాతన శివలింగం వెలుగు చూసిన నేపథ్యంలో తాళ్లపాక, పరిసర ప్రాంతాల్లో పురావస్తు శాఖ తవ్వకాలు చేపట్టాలనే డిమాండ్ కూడా ఊపందుకుంటోంది. ఈ పరిస్థితుల్లో ఈ చెరువు ఆక్రమణలపై పది నెలలుగా వస్తున్న తీవ్రమైన ఆరోపణలు మరోసారి చర్చనీయాంశమయ్యాయి. అన్నమయ్య జన్మ స్థలమని చెప్పి తాళ్లపాక అభివృద్ధిని డిమాండ్ చేస్తున్న ఆ గ్రామ యువతలో కూడా అంతర్మథనం



మొదలైంది. అన్నమయ్య ఆడిపాడిన చెరువు కళ్ల ముందే కనుమరుగైపోతున్నా, డ్రైనేజీ నీటితో కలుషితమై పోతున్నా పట్టించుకోని మనకు ఆయన పేరు చెప్పి అభివృద్ధిని డిమాండ్ చేసే నైతిక హక్కుందా అనే విచారం కూడా వారిని అంటిపెట్టుకుని ఉన్నట్టు తెలుస్తోంది. అన్నమయ్య బాల్యస్మృతులతో నిండిన అత్యంత విలువైన భూభాగం ఎకరాలకు ఎకరాలు భ్రష్టు పట్టిపోతూ ఉంటే ఏమాత్రం ప్రతిఘటించకుండా, దాగి ఉన్న చరిత్రను పురావస్తు శాఖ బయటకు తీయాలని డిమాండ్ చేయడం కూడా కొందరికి నచ్చడం లేదు. అయితే చెరువు ఆక్రమణలపై ఇప్పటికే కొందరు జర్నలిస్టులు, న్యాయవాదులు బలంగా పోరాడుతున్నారు కదా, మనం గ్రామ అభివృద్ధికి కృషి చేద్దాం అనే రీతిలో కొందరు ముందుకు పోతున్నారు. ఈఆలోచన అభినందనీయమే అయినప్పటికీ స్థానిక సమస్యను గ్రామస్థులు పట్టుబట్టి సాధించుకోవడానికి, ఐదారు మంది స్థానికేతరులు పోరాడి సాధించిపెట్టడానికి చాలా చాలా వ్యత్యాసం ఉందనే విషయాన్ని కూడా దృష్టిలో పెట్టుకోవాలి. రెండింటి మధ్య వ్యత్యాసం అర్థం కావాలంటే ఇరు ప్రయత్నాలనూ సమీక్షిం చుకోవాలి. ఆ దిశగా చూస్తే చెరువుకబ్జాలను తొలగించడానికి స్థానికేతరులు పది నెలలుగా సర్వశక్తులూ ఒడ్డి పోరాడు తున్నా పూర్థిస్థాయిలో ఫలితం ఇంకారాలేదు. కానీ గ్రామాభివృద్ధికి సంబంధించి స్థానికులు పెట్టిన ప్రపోజల్ ను టీటీడీ ఓకేచేసి కార్యాచరణకు కూడా పూనుకుంది. చెరువు కబ్జాలను తొలగించడం అనేది అధికారుల కర్తవ్యం. గ్రామాభివృద్ధి అనేది టీటీడీ ముందుకొచ్చి చేపట్టాల్సిన పెద్ద పని. కానీ ఎందుకని పెద్ద పనే సులువుగా మొదలైపోయిందో తెలుసా? కేవలం గ్రామస్థులు ముందుండటం వల్ల. చెరువు కబ్జా విషయంలో కూడా గ్రామస్థులు పట్టుబట్టి కూర్చుంటే పట్టుమని పదిరోజుల్లో చెరువు శుభ్రమైపోతుంది. ఇందులో ఎలాంటి అనుమానమూ అక్కర్లేదు. ఎందుకంటే ఆ దిశగా పోరాడుతున్న జర్నలిస్టులు, న్యాయవాదులు ఇప్పటికే గ్రౌండ్ ప్రిపేర్ చేసి పెట్టారు. 1906వ సంవత్సరం నాటి విలేజ్ మ్యాప్ బయటకు తీశారు. దాని ఆధారంగా చెరువును

మిగతా 2లో



# శీతల గంగమ్మ తల్లిని దర్శించుకున్న చమర్తి

## - చమర్తికి ఘన స్వాగతం పలికిన సిద్ధవటం తెలుగు తమ్ముళ్లు

**సిద్ధవటం మేజర్ న్యూస్:** సిద్ధవటం మండలం మాధవరం 1 గ్రామస్తుల ఆహ్వానం మేరకు నేడు గురువారం హాజరై పార్వతీపురం గ్రామంలో వెలసిన శీతల గంగమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక

మిగతా 2లో



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచాలి

## - అన్ని మందులను అందుబాటులో ఉండేలా చూడాలి

## - కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదేశం

**కురబలకోట,మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గం, కురబలకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మరింత పరిశుభ్రత పాటించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి వైద్యాధికారులు సిబ్బందిని ఆదేశించారు.గురువారం ఉదయం కురబలకోటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆకస్మిక తనిఖీ చేశారు.ఆకస్మిక తనిఖీల్లో భాగంగా ప్రతిరోజు ఓపి ఎంత వస్తున్నారు,ఎంతమంది సిబ్బంది పని చేస్తున్నారని,వైద్య ఆరోగ్య సిబ్బంది పనితీరు,రక్త పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రిలో చేస్తున్నారా లేదా డయాబెటిస్,హైపర్ టెన్షన్ తదితర సంబంధిత వ్యాధిగ్రస్తులు ఎంతమంది వస్తున్నారని,ప్రజలకు అవసరమయ్యే అత్యవసర మందులు కొరత ఏవేవి ఉన్నాయని తదితర అంశాలను కలెక్టర్ డాక్టర్ చక్రవర్తి అడిగి తెలుసుకున్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సిబ్బంది స్నేహపూర్వకంగా మెలిగారా లేదా వంటి అంశాలపై ముఖ్యమంత్రి కార్యాలయం ప్రజల నుండి అభిప్రాయాలను సేకరిస్తోందని పేర్కొన్నారు.ప్రజలకు అవసరమయ్యే మందులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో



ఉండాలని ఆదేశించారు.అవసరమైన మందులను తెప్పించుటకు ఇండెంటును ఎప్పటికప్పుడు తయారు చేసి పంపాలన్నారు.అలాగే మెడికల్ ఆఫీసర్లు ప్రజలతో మానవతా దృక్పథంతో మెలగాలని,తమ సిబ్బందికి కౌన్సిలింగ్ చేసి సిబ్బంది ప్రజలతో స్నేహపూర్వకంగా మెలిగేలా చూడాలని,ప్రజల నుండి సిబ్బంది యొక్క ప్రవర్తనపై అభిప్రాయాలను సేకరించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.కొన్ని పీ.హెచ్.సీ లలో మెడికల్ అధికారులు ప్రజలతో మంచి ప్రవర్తనతో మెలిగినప్పటికీ కిందిస్థాయి సిబ్బంది ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగడం లేదని

మిగతా 2లో



## మోడల్ ప్రైమరీ పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి

**సుండుపల్లె మేజర్ న్యూస్:** సుండుపల్లి మండలం గుల్ల వాండ్లపల్లి మోడల్ ప్రైమరీ పాఠశాలను అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రమణ్యం పర్యవేక్షించారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని రికార్డులను పరిశీలించారు. అనంతరం విద్యార్థుల హాజరు ఉపాధ్యాయుల బయోమెట్రిక్ పాఠశాల శుభ్రత గురించి టాయిలెట్స్ పరిశీలించారు అనంతరం ఉపాధ్యాయులకు తగిన సూచనలు సలహాలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో సుండుపల్లి విద్యాశాఖ అధికారి వెంకటేష్ నాయక్, ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి పార్వతి కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## అన్నమయ్య జిల్లా ఎస్పీకి జాతీయ ఎస్సీ కమిషన్ నోటీస్

### - బుద్ధుని తల నరికిన ఘటనపై 30 రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశం



Government of India
National Commission for Scheduled Castes
(A Constitutional body set up under Article 338 of the Constitution of India)
(Jurisdiction: Telangana,Andhra Pradesh, Madhya Pradesh & Chhattisgarh)
906,C.G.O.TOWERS,KAVADIGUDA,HYDERABAD-500080
Tele:(040)27534907,29561965 (Fax):040-29561965
Toll Free No. 1800-1800-345
Email:ncsc.ap@nic.in

Date : 16/07/2025

File No. ESDW/BE/AP/2025/301742

Notice

To

The Superintendent of Police
Annamayya District, AP.
Email Id:
sp.annamayyadistrict@gmail.com

Sub: Inhuman discretion and beheading the Buddha statue at Buddinikonda, Mandapalle Rural-Reg

Sir/Madam,

Whereas a Petition/complaint/information has been received by the National Commission for Scheduled Castes from Bethala Sudarshanam dated 11/07/2025 as enclosed and the Commission has decided to investigate/inquire into the matter in pursuance of the powers conferred upon it under Article 338 of the Constitution of India.

You are hereby requested to submit the facts and information on the action taken on the allegations/matters to the undersigned within 30 Days of receipt of this notice either by post or in person or by any other means of communication.

Please take notice that in case the Commission does not receive reply from you within the stipulated time, the Commission may exercise the powers of Civil Courts conferred on it under Article 338 of the Constitution of India and issue summons for your appearance in person or by a representative before the Commission.

Yours faithfully,

Dr. G Sunil Kumar Babu
DIRECTOR

Copy for information to:-

Bethala Sudarshanam,R/o D.No. 22c-12-9/1 Near Vinayaka Temple, Power Pet, Eluru, West Godavari District, Andhra Pradesh ,Eluru,West Godavari,Andhra Pradesh,

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మదనపల్లె బుద్దినికొండలో బుద్ధుని విగ్రహాన్ని ధ్వంసం చేయడం,తల విరగగొట్టి చేతుల్లో పెట్టడం,క్రిందకు తోసేయడం వంటి అమానవీయ,అసహన చర్యలపై జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ (ఎస్సీ,ఎస్టీ) స్పందించింది. 2025,జూలై 11న భారతీయ అంబేద్కర్ సేన (బాస్)తో కలిసి సమతా సైనిక్ దళ్ చేసిన ఫిర్యాదును పరిశీలించిన కమిషన్,2025 జూలై 16న అన్నమయ్య జిల్లా ఎస్పీకి నోటీసు జారీ చేసింది. ఘటనపై సంపూర్ణ నివేదికను 30 రోజుల్లోపు సమర్పించాలని,లేదంటే ఆర్టికల్ 338 ప్రకారం కమిషన్‌కు కల్పించిన న్యాయ అధికారాలు వినియోగించి సమన్లు జారీ చేసే అవకాశం ఉందని కమిషన్ నోటీసులో స్పష్టం చేసింది.

### ఎస్పీ,సీఐ,ఎస్ఐలపై కేసులు వేస్తాం : పీటీఎం శివప్రసాద్

బుద్ధునికొండలో జరిగింది కేవలం విగ్రహ ధ్వంసం మాత్రమే కాదని,ఇది బౌద్ధుల ఆధ్యాత్మిక గౌరవం మీద జరిగిన తీవ్ర దాడి అని,ఇది మొత్తం ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీల ఆత్మగౌరవాన్ని, భావప్రకటన స్వేచ్ఛను,మత స్వేచ్ఛను దెబ్బతీసే కుట్రగా భావించాలని భారతీయ అంబేద్కర్ సేన (బాస్) వ్యవస్థాపకుడు పీటీయం శివప్రసాద్ స్పష్టం చేశారు. ప్రభుత్వం,పోలీసు శాఖ,పౌర సమాజం ఈ దుర్ఘటనపై సానుకూలంగా స్పందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బుద్ధుని తల విరగ్గొట్టిన దుండగులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని,ధ్వంసం చేయబడిన బుద్ధుని విగ్రహం స్థానంలో నూతన విగ్రహాన్ని ప్రతిష్టించి,బౌద్ధ సంప్రదాయం ప్రకారం పూజలు జరిపించాలని డిమాండ్ చేశారు. బౌద్ధ ఆధ్యాత్మిక,పర్యాటక ప్రాంతాలకు భద్రత కల్పించి,రక్షణ చట్టాలు అమలు చేయాలన్నారు. ఇలాంటి దాడులు మత ఘర్షణలుగా మారకుండా తక్షణ నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. బుద్ధుడి విగ్రహం ధ్వంసంపై తక్షణమే స్పందించినందుకు జాతీయ ఎస్సీ కమిషన్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. న్యాయం జరిగే వరకు ఈ అంశాన్ని వదిలి పెట్టే ప్రసక్తే లేదని,ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని చెప్పారు. రాజ్యాంగ సూత్రాలకు విరుద్ధంగా అన్నమయ్య జిల్లా ఎస్పీ సొంత రాజ్యాంగం అమలు చేస్తున్నారని దీన్ని ఎంతమాత్రం సహించబోమన్నారు. బుద్ధుని విగ్రహం తల తొలగించిన విషయంలో అహేతుకంగా,అన్యాయంగా ప్రవర్తించిన ఎస్పీ,మదనపల్లె తాలూకా సీఐ,వన్ టౌన్ ఎస్ఐలపై కేసులు వేస్తున్నామని,వీరికి తగిన శిక్ష తప్పదని శివప్రసాద్ స్పష్టం చేశారు.





## శీతల గంగమ్మ తల్లిని దర్శించుకున్న చమర్తి



**(మొదటి పేజీ తరువాయి)**పూజలు చేయించిన రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలు అందజేసి చమర్తిని ఘనంగా సన్మానించడం జరిగినది. చమర్తి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వానికి పార్వతీపురం గ్రామస్థులకు ప్రజలకు ఆ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రార్థించారు అనంతరం డాక్టర్ వీరభద్రుడు నివాసంలో తేనేటి విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధవటం మండల టిడిపి అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి, మండల క్లస్టర్ ఇంచార్జ్, దశరథ రామానాయుడు,( దశ) మాజీ సింగల్ విండో అధ్యక్షులు జగదీష్ కుమార్ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహన కార్యదర్శి, కాడే శ్రీనివాసులు నాయుడు, మాజీ జెడ్పిటిసి చలమయ్య యాదవ్, నియోజవర్గ మైనార్టీ నాయకులు డాక్టర్ వీరభద్రుడు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవహర్ భాష, మాజీ సింగల్ విండో డైరెక్టర్, బాల్ రెడ్డి, మాజీ మండల కన్వీనర్, మామిడి సుబ్బారెడ్డి, మాజీ ఎంపీటీసీ, జింగిటి రాజేంద్రప్రసాద్ యాదవ్, సర్పంచి ప్రతినిధులు, తుర్రా ప్రతాప్ నాయుడు, వెంకటేశ్వర్లు, నియోజవర్గ యువత వీరనాల రామచంద్ర, పార్ల రమణ, మహేశ్వర్ రెడ్డి, మురళి, హరి, రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు ఆలయ కమిటీ సిబ్బంది పాల్గొనడం జరిగినది

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచాలి



**(మొదటి పేజీ తరువాయి)**వారు తమ ప్రవర్తనను మార్చుకొని ప్రజలతో సఖ్యతగా మెలగాలన్నారు. డయాబెటిస్,హైపర్ టెన్షన్,మేటర్నల్ హెల్త్,నియోనేటల్ హెల్త్,అభ ఐడి మ్యాపింగ్ తదితర అంశాలలో రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు అన్ని పిహెచ్సిలు పనిచేయాలన్నారు. వర్షాకాలంలో వ్యాప్తి చెందే సీజనల్ వ్యాధులపై దృష్టి సారించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వైద్య సేవలు మిగిలిన సేవలు కంటే ప్రజలకు అత్యవసరమని చాలా ఉన్నతమైన సేవ అని పేర్కొన్నారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రతి 15 రోజులకు ఒకసారి మండల ప్రత్యేక అధికారి,ఎమ్మార్వో,ఎంపీడీవో అంగన్వాడి సెంటర్లు,స్కూల్స్,పిహెచ్సి ఎస్ డబ్ల్యూపిసి,హాస్టల్లో విజిట్ చేయాలని వచ్చిన ప్రతిసారి విజిటర్స్ బుక్ నందు మీ అభిప్రాయాలను అందులో నమోదు చేయాలని,ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారులతో చర్చించి వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు. ఆసుపత్రిలో పరిశుభ్రత ఇంకా మరింత మెరుగుపడేలా చూడాలని డాక్టర్ మరియు సిబ్బందికి తెలియజేశారు.

**చెత్త నుండి సంపద సృష్టి కేంద్రాలను పకడ్బందీగా నిర్వహించాలి**

కురబలకోట గ్రామ పంచాయతీలో ఎన్ని గృహాలు ఉన్నాయి, ఎంతమంది పారిశుధ్య సిబ్బంది పనిచేస్తున్నారు,రోజూ ఎంత చెత్త వస్తుంది,సేకరించిన చెత్తను ఎక్కడ డంప్ చేస్తున్నారు,తడి చెత్త పొడి చెత్త విడివిడిగా వేరు చేస్తున్నారా లేదా,నేడు ఎంత మంది నుంచి చెత్త సేకరించారు,గృహాల నుండి చెత్తను ఏ సమయం నుండి ఏ సమయం లోపల సేకరిస్తున్నారు,ట్రై సైకిల్,ఆటోలు ఎన్ని ఉన్నాయని,శానిటేషన్ వర్కర్లకు జీతభత్యాలు ఎప్పటివరకు ఇచ్చారు,ఈ ఎరువును అమ్ముతున్నారా తీసుకెళ్ళుటకు రైతులు ముందుకు వస్తున్నారా,15వ ఆర్థిక సంఘం నిధులు ఎంత ఉన్నాయి సంబంధిత వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అన్ని గ్రామాల్లో ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండే ఇంటింటి నుండి తడి చెత్త,పొడిచెత్తను విడివిడిగా సేకరించి చెత్త నుండి సంపద సృష్టి తయారు కేంద్రాలకు తరలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే ఐవిఆర్ఎస్ కాల్స్ అంగళ్లు,కురబలకోట పాజిటివ్ రెస్పాన్స్ 85 శాతం ప్రజల నుండి అభిప్రాయాన్ని తెలిపారని ఇంకా మంచి పురోగతి సాధించాలన్నారు. అలాగే మట్లివారిపల్లి నందు గ్రీన్ అంబాసిడర్ల కొరత,వారి జీతభత్యాలకు నిధుల కొరత,ట్రై సైకిల్స్ ద్వారా చెత్త సేకరించుటకు ఒక గ్రామం నుండి మరొక గ్రామానికి వెళ్ళుటకు దాదాపు రెండు నుంచి మూడు కిలోమీటర్ల దూరం వస్తున్నదని అందువల్ల ఆ గ్రామాలలో కొంత వెనకబడి ఉన్నామని ఎంపీడీవో తెలిపారు. చెత్త నుండి సంపద సృష్టి తయారు కేంద్రాన్ని (ఎస్డబ్ల్యూపిసి)తడి పొడి చెత్తను వేరు చేయుటకు చెత్తంతా రోడ్డుపైన వేశారని వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ధనుంజయలు,ఎంపీడీవో గంగయ్య,డాక్టర్ చక్రపాణి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏడు కొండల వాడా చూస్తూ ఉండిపోవాలా?

**(మొదటి పేజీ తరువాయి)**ఒక్కరోజులో సర్వే చేయొచ్చు. అలాగే హైదరాబాద్ - చెన్నయ్ జాతీయ రహదారి నుంచి చెరువులో మధ్యలోకి ఉన్న ఫోర్ లేన్ రోడ్డు తొలగించాలని తహసీల్దారు ఒకటికి రెండు నోటీసులు ఇచ్చేలా చేశారు. దీని మీద కబ్జాదారులు హైకోర్టు కెళ్లి కూడా తోక ముడుచుకుని వచ్చేశారు. ఈ పరిస్థితుల్లో గ్రామస్థులు ప్రొక్లయిన్ పెట్టి ఆ రోడ్డు పీకేయించినా అది చట్టసమ్మతమే అవుతుంది. ఒక్కమాటలో చెప్పాలంటే తాళ్లపాక గ్రామస్తులు అనుకుంటే పది రోజుల్లో చెరువు కబ్జాలు తొలగిపోతాయి. ఈ రోజు తాళ్లపాకకు ఆ మాత్రమైనా ప్రాధాన్యత ఉందంటే ఒకప్పుడు మీ ఊరివాడైన కృష్ణంరాజు చేసిన న్యాయం పోరాటం వల్లనేనన్న విషయం విస్మరించకండి. ఊరికి ఉపయోగపడే అవకాశం ఎప్పుడు పడితే అప్పుడు ఎవరికి పడితే వారికి రాదు. ఎంతో పుణ్యం చేసుకుని ఉండాలి. ఆ అవకాశం ఇప్పుడు మీకు వచ్చింది. అన్నమయ్య వారసులుగా ఊరికి ఉపకారం చేసి చరిత్రలో నిలిచిపోయే భాగ్యాన్ని సద్వినియోగం చేసుకోండి.

**మొదటగా కబ్జాలు తొలగించాలి**

తాళ్లపాక అభివృద్ధి పనులు మొదలు కావడం హర్షించదగ్గ విషయమే అయినప్పటికీ గ్రామస్తులు ఇక్కడ కాస్త నేర్పుగా వ్యవహరించాలి. ఇప్పటికే చెరువు కబ్జా విషయం సీఎం, పీఎంల దాకా పోయింది. చెన్నయ్ లోని జాతీయ హరిత ట్రిబ్యునల్లో కూడా కేసు (123/2025) నడుస్తోంది. అందువల్ల చెరువు అభివృద్ధి పనుల జోలికి వెళ్లే ముందు కబ్జాలను ఖాళీ చేయిస్తే గ్రీన్ ట్రిబ్యునల్లో కేసు ఉపసంహరించుకోవచ్చు. తర్వాత గ్రామస్తులకు నచ్చిన విధంగా చెరువును సుందరీకరించుకోవచ్చు. గ్రీన్ ట్రిబ్యునల్లో కేసు ద్వారా చెరువు కబ్జాలను తొలగించడం ప్రభుత్వ కర్తవ్యమై కూర్చుంది. ఈ పరిస్థితుల్లో గ్రామస్థులు పట్టుబడితే ప్రభుత్వం గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలు వచ్చేవరకూ ఆగకుండా కబ్జాలను ఖాళీ చేయించేసి ఆ క్రెడిట్ తన ఖాతాలో వేసుకుంటుంది. తమకు ఆ ఆలోచన లేదనుకుంటే గ్రామాభివృద్ధి వరకే చూసుకుని చెరువు జోలికి పోకుండా ఉండటం ఉత్తమమని నిపుణులు భావిస్తున్నారు.



## పంజం సుకుమార్ రెడ్డి కర్మ క్రియల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు మండలం అనంతరాజుపేట గ్రామపంచాయతీ పరిధిలోని తూర్పుపల్లి గ్రామం నందు కీర్తిశేషులు పంజం సుకుమార్ రెడ్డి కర్మ క్రియల కార్యక్రమానికి హాజరైన కోడూరు మాజీ శాసనసభ్యులు కోడూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొరముట్ల శ్రీనివాసులు నివాళులర్పించారు. అంతేకాకుండా ఈ కార్యక్రమంలో కోోడూరుడ సర్పంచ్ శివయ్య. కోడూరు పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సిహెచ్ రమేష్ బాబు, రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి మందల నాగేంద్ర, యనమల రత్నయ్య, పుష్పలత చంద్రశేఖర్, ఎంపిటిసి. శంకరయ్య. పెనుగొండ సుబ్బరాయుడు. వార్డు సభ్యులు వెంకటరమణ .సుబ్బరాయుడు వాసా బాబు మొదలగువారు నివాళులర్పించారు.

## 9 మంది పేకాట రాయళ్లు అరెస్ట్

**కె.వి పల్లి మేజర్ న్యూస్:** కె.వి పల్లి మండలం, మదిపట్ల వాండ్లపల్లి పంచాయతీ జాండ్రపేట వద్ద పేకాట ఆడుతున్న 09 మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 10110 రూపాయల, 52 పేక ముక్కలను స్వాధీన పరుచుకుని గేమింగ్ యాక్ట్ క్రింద కేసు నమోదు చేసినట్లు కె.వి పల్లి సబ్ ఇన్స్పెక్టర్ వి.చిన్న రెడ్డప్ప తెలిపారు. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వ్యక్తుల సమాచారాన్ని పోలీస్ వారికి అందజేయాలని ప్రజలను కోరారు.

## కేవి పల్లె ఆదర్శ పాఠశాలను మండల పరిష విద్యాశాఖ అధికారులతో కలిసి ఆకస్మిక తనిఖీ



**కేవి పల్లి మేజర్ న్యూస్:** కేవి పల్లె ఆదర్శ పాఠశాలను మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ సుధాకర్ మరియు మండల విద్యాశాఖ అధికారులతో కలిసి తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీలో ఆదర్శ పాఠశాల విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించడం జరిగింది తదనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించడం జరిగింది. తర్వాత ఆదర్శ పాఠశాలకు అనుసంధానంగా ఉన్నటువంటి గర్ల్స్ హాస్టల్ లో భోజన సదుపాయాల గురించి, వసతుల తనిఖీ చేసి విద్యార్థినులతో ముఖాముఖి నిర్వహించి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శీను నాయక్, మండల విద్యాశాఖ అధికార్లు రెడ్డి భాష, సుబ్రహ్మణ్యం రెడ్డి, పాఠశాల కమిటీ చైర్మన్ రెడ్డి భాషా, పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ చెన్నూరి బాలాజీ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ములకలచెరువు ఎక్సైజ్ సీఐగా హిమ బిందు



**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు ఎక్సైజ్ సీఐ గా హిమ బిందు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న సీఐ మాధవి మదనపల్లి బార్డర్ చెక్పోస్ట్ కు బదిలీపై వెళ్లడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రాయచోటి నుండి బదిలీపై ఇక్కడికి వచ్చి బాధ్యతలు చేపట్టిన సీఐ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాట్లాడుతూ కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో ప్రత్యేక నిఘా ఉంచుతామన్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహించిన, నాటుసారా వండిన కఠిన చర్యలు తప్పు అని వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

## కారంచేడు అమర వీరులకు జోహార్లు అమరవీరుల ఆశయాలను కొనసాగిద్దాం



**పీలేరు మేజర్ న్యూస్:** మహా జననేత ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం అన్నమయ్య జిల్లా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, పీలేరు నియోజకవర్గ ఎం ఎస్ పి ఇన్చార్జి గండికోట వెంకటేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కారంచేడు మృతవీరులకు నివాళులు అర్పించే కార్యక్రమానికి ప్రజాసంఘాల నాయకులు మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరిని కుమార్, భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర కార్యదర్శి పాలకుంట్ల శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి ముల్లంగి కృష్ణయ్య, బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి చిత్తూరు జిల్లా కన్వీనర్ ఎద్దుల మహేష్ యాదవ్ లు పాల్గొన్నారు స్థానిక అంబేద్కర్ సర్కిల్ నందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం కారంచేడు మృతవీరుల చిత్రపటానికి పూలు చల్లి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కారంచేడు మృత వీరుల రుధిర క్షేత్రం విజయనగర్ కాలనీ,చీరాల. కారంచేడు లో 40 ఏళ్ళు క్రితం భూస్వామ్య వర్గాల ఆధిపత్యాన్ని ప్రశ్నించి , వాళ్ళ తో పొట్లాడి , పోరాడి మృతి చెందిన కారంచేడు మాదిగ పల్లే మృతవీరులు త్యాగాలు మరువలేనివని వారి ఆశయాలను కొనసాగించడం మన బాధ్యత అని కొనియాడారు కులం మాదులు రెచ్చిపోయిన రోజు కులాంతరాలు నిర్మించబడ్డ ఈ కుట్రల సమాజంలో సాటి మనుషులను కూడా సమానంగా చూడలేమని నిరూపించిన రోజు కుల అహంకారంతో దాడులు చేసిన రోజు ప్రశ్నించిన వారి ప్రాణాలు తీసి న రోజు తిరగబడిన వారి తలలు నరికి ఎదురొచ్చిన వారిని ఎదిరించిన ఆడవారి పైన పైశాచికంగా అఘాయిత్యాలు చేసి పల్లెనంత వల్లకాడు చేసి రక్తపాతాన్ని సృష్టించారని ఈ కుల అహంకారుల సాటి మనుషులు ప్రాణాలు చేసే ఉన్మాదులను చేసి తోటి మనుషులను అంతరాన్ని వాళ్ళు అంటూ ఊరవతల వెలివేసి అగ్రకుల అహంకారం అధమ కులం అంటూ సాటి మనుషులను అణిచివేసింది కలబడి నిలబడి తిరిగి పోరాడి మృతి చెందిన కారంచేడు మృతుల ఆశయాలు కొనసాగించినప్పుడే వారి ఆత్మ చేకూరుతుందని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఈ పూరి వెంకటరమణ, కప్పురం చంద్రయ్య, రాచపల్లి వెంకటరమణ, విజయ భాస్కర, ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ గండికోట రెడ్డి కుమార్, రాజేష్, నరసింహ, ఎం ఎస్ పి నాయకులు బాలసుబ్రమణ్యం, మురళి, విహెచ్పిఎస్ నాయకులు భాస్కర, వెంకటేష్, బీసీ నాయకులు అంబులెన్స్ బాబు, రవీంద్ర, హరీష్, మైనారిటీ నాయకులు ఫైర్ రోజ్ ఖాన్,ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నవరం, రవి, రాము, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ప్రశంసలు అందుకుంటున్న సీఎం చంద్రబాబు,ఎమ్మెల్యే జహా

**- టిడిపి సీనియర్ నాయకులు గంగారపు రామ్మూర్తి నాయుడు ప్రశంస**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,మదనపల్లి నియోజకవర్గం అభివృద్ధి కోసం ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా నిరంతరం కృషి చేస్తున్నారని తద్వారా ప్రజల మన్ననలు పొందుతున్నారని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గంగారపు రామ్మూర్తి నాయుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏడాది కూటమి పాలన అద్భుతంగా సాగిందన్నారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తూ ప్రజలకు అండగా నిలిచారన్నారు. ముఖ్యంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు,తల్లికి వందనం,సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు, అన్న క్యాంటీన్ల పథకాల అమలుతో ప్రతి ఇంట సంక్షేమం వెల్లివిరుస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో రాష్ట్రం అన్నిరంగాలలో అభివృద్ధి పథంలో పయనిస్తోందన్నారు. అదేవిధంగా మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా మదనపల్లి నియోజకవర్గపు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారన్నారు. నియోజకవర్గంలో నిరంతరం పర్యటిస్తూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల ద్వారా పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నారన్నారు. మదనపల్లి పట్టణ అభివృద్ధిపై ఆయన ప్రత్యేక దృష్టి సారించార న్నారు. సిటిఎం రోడ్డు విస్తరణ,డ్రైనేజీ పునరుద్ధరణ,మౌలిక సదుపాయాలు కల్పనకు కోట్లాది రూపాయలు మంజూరు చేశారన్నారు. సంక్షేమ పథకాలను అర్హులందరికీ సకాలంలో అందే విధంగా చర్యలు చేపట్టారన్నారు. పట్టణానికి ఔటర్ రింగ్ రోడ్డు,ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణాల చేపట్టేందుకు ఆయన కృషి చేస్తున్నారని,ఈ ప్రతిపాదనలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారని తెలిపారు. ప్రస్తుతం నియోజకవర్గంలో జరుగుతున్న సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని హర్షం వ్యక్తం చేశారు. మున్ముందు ఎమ్మెల్యే జహా నాయకత్వంలో నియోజకవర్గ మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## అధిక వడ్డీలు వసూలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్**



**మదనపల్లి టౌన్,మేజర్ న్యూస్ :** మదనపల్లి పట్టణం, నీరుగట్టువారి పల్లిలో ప్రభుత్వ అనుమతులు లేకుండా డబ్బులు ఇచ్చి,అమాయక ప్రజల నుంచి అధిక వడ్డీలు వసూలు చేస్తూ వారిని ఆర్థికంగా దోచుకుంటున్న రుణదారులపై ప్రభుత్వం,పోలీసులు వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఇది సామాజిక న్యాయం మీద దాడి,చట్టాలపై విరోధం. ప్రైవేట్ ఫైనాన్స్,డబ్బు ఇచ్చే వ్యక్తులు అధిక వడ్డీతో బెదిరింపులకు పాల్పడడం మదనపల్లి పట్టణం నీరుగట్టువారిపల్లి ప్రాంతాల్లో కుటుంబాలు తీవ్ర ఆర్థిక నష్టాల్లోకి వెళ్లిపోతున్నాయి. కొంతమంది ఆకతాయి వడ్డీ వ్యాపారుల వల్ల మనుషులు ఆత్మహత్యల వరకు వెళ్లిన ఉదాహరణలు కూడా ఉన్నాయన్నారు. జిల్లా కలెక్టర్,పోలీస్ శాఖ ఈ సమస్యను తీవ్రంగా తీసుకుని,సంబంధిత చట్టాల కింద కేసులు నమోదు చేసి,చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలకు చట్టపరమైన పరిరక్షణ కల్పించే బాధ్యత ప్రభుత్వంపై ఉందని,అలాగే ప్రజలకు చట్టపరమైన రుణ సంస్థలు,బ్యాంకుల ద్వారానే రుణాలు తీసుకోవాలని ఏఐటీయూసీ విజ్ఞప్తి చేస్తున్నదని. ప్రజలు అధిక వడ్డీల వలలో పడకూడదని తెలిపారు. అధిక వడ్డీలు చెల్లించలేక డబ్బులు ఇచ్చిన వారి వేదింపులు తట్టుకోలేక ఈ మధ్య రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆత్మహత్య చేసుకున్నాడని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధిక వడ్డీలకు డబ్బులు ఇచ్చే అక్రమ దందాను అరికట్టాలని ఆయన పోలీసులకు విజ్ఞప్తి చేశారు.

## తెలుగుదేశం పార్టీకి వీరవిధేయుడు మంజునాథ్


**- పుట్టినరోజు వేళ కొనియాడిన ఎమ్మెల్యే,ఆ పార్టీ నాయకులు**



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీకి మంజునాథ్ వీరవిధేయుడని ఆపార్టీ నాయకులు పేర్కొన్నారు. గురువారం మంజు నాథ్ పుట్టినరోజు వేడుకలు నిరాడంబరంగా జరిగాయి. మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా చరవాణి ద్వారా పలువురు టిడిపి నాయకులు ప్రత్యక్షంగా మంజునాథ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి నిజాయితీగా పని చేసే యువ నాయకుల్లో మంజునాథ్ ఒకరని కితాబునిచ్చారు. ఇటువంటి నిస్వార్థమైన యువ నాయకుల వల్ల పార్టీ కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయన్నారు. అనంతరం పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలు చురుగ్గా పాల్గొంటూ ఎమ్మెల్యే షాజహాన్ బాషా వద్ద ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. ఎమ్మెల్యే జహా వీరాభిమానిగా మంజునాథ్ ప్రత్యేక ముద్ర వేసుకున్నారని కొనియాడారు. నిరంతరం తెదేపా అభ్యున్నతి కోసం పనిచేసే మంజునాథ్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.

# విద్యార్థుల అభ్యసనంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

– గుణాత్మక విద్యను అందించడమే లక్ష్యం – డైట్ సీనియర్ లెక్చరర్ మడితాటి నరసింహారెడ్డి వెల్లడి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసనం పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని డైట్ సీనియర్ లెక్చరర్ మడితాటి నరసింహారెడ్డి అన్నారు. గురువారం ఉదయం రాయచోటి పట్టణం కొత్తపేటలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలపై అధ్యయనాన్ని డైట్ తరపున ఆయన చేపట్టారు. గత సంవత్సరం 3వ తరగతి పూర్తి చేసుకుని ప్రస్తుతం 4వ తరగతిలో ఉన్న 20 మంది విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను తెలుగు, ఆంగ్లం, గణితం నందు ఏ విధంగా ఉన్నాయో పరిశీలించి నమోదు చేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో వినడం, మాట్లాడ్డం, చదవడం, రాయడం వంటి కనీస అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేలా బోధన చేయడం ప్రాథమిక విద్యలో ప్రధానమన్నారు. తెలుగు, ఆంగ్లం భాషల పిరియడ్ నందు అందమైన చేతి వ్రాత వచ్చేలా ప్రతిరోజు ప్రాక్టీస్ చేయించాలన్నారు. గణిత బోధనలో తరగతి వారీగా పట్టికలపై మౌఖిక సాధనను చేపట్టాలన్నారు. మారుతున్నకాలానికిఅనుగుణంగా సాంకేతికతను జోడించి బోధన చేయడం ద్వారా విద్యార్థులుపాఠ్యాం శాలను సులభంగా అర్థం చేసుకుంటార న్నారు. ఇందుకోసం తరగతి వారీ చార్టులు, కథల పుస్తకాలు, డ్రాయింగ్, పెయింటింగ్ సామాగ్రి, వర్క్ షీట్లు, వర్క్ బుక్కులు, పోస్టర్లు, క్రాఫ్ట్ వస్తువుల వంటి అభ్యసనసామాగ్రినిప్రతివిద్యార్థికి సమకూర్చాలన్నారు. నో బ్యాగ్ డే రోజు పేపర్ కటింగ్ లు, డ్రాయింగ్, పాటలు, నృత్యం వంటి వినూత్నకార్యక్రమాలలోపాల్గొనేలా విద్యార్థులనుప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకటయ్య, శ్రీవాణి, వనజాక్షి తదితరులు పాల్గొన్నారు.



# అటల్ ల్యాబ్‌ల బలోపేతమే లక్ష్యం

అన్నమయ్య జిల్లా నుండి 5 మందికి జిల్లా రిసోర్స్ పర్సన్‌లుగా రాష్ట్రస్థాయిలో శిక్షణ






**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** విద్యార్థులలో నైపుణ్యాభివృద్ధి లక్ష్యంగా స్థాపించబడిన అటల్ టింకరింగ్ ల్యాబ్ లను సమర్ధ వంతంగా నిర్వహించడానికి ఎంపిక చేయబడిన జిల్లా రిసోర్స్ పర్సన్ లకు రాష్ట్రస్థాయిలో నాలుగు రోజులపాటు వర్క్ షాప్ నిర్వహిస్తున్నారు. విజయవాడలోని మేరీస్ స్టెల్లా కళాశాలలో ఈనెల 15వ తేదీ నుండి 18వ తేదీ వరకు అటల్ రిసోర్స్ పర్సన్స్ కు రాష్ట్రస్థాయి వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు అన్నమయ్య జిల్లా నుండి జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి, ఆటల్ జిల్లా రిసోర్స్ పర్సన్లు సెట్టెం ఆంజనేయులు, షర్ఫుద్దీన్, వెంకటేశ్వర్లు, హేమంత కుమార్, మనోహర్ లు పేర్కొన్నారు. డిజైన్ థింకింగ్, ఏ ఐ టూల్స్, ఎలక్ట్రానిక్స్, రాస్పు బెర్రీ పై, సోలార్ పవర్ రోబోటిక్స్, కోడింగ్, అటల్ డాష్ బోర్డు మొదలగు అంశాలపై వీరికి శిక్షణ ఇస్తున్నారు. శిక్షణానంతరం వీరు వీరి అటల్ ల్యాబ్ లలో విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి తోడ్పడడంతోపాటు, ఒక్కొక్కరు మరో నాలుగు పాఠశాలలకు మార్గదర్శకత్వం వహించబోతున్నారు. అన్నమయ్య జిల్లాలోని 27 ప్రయోగశాలలలో విద్యార్థులు ప్రయోగాలు చేస్తూ ఆవిష్కరణలు రూపొందించ వచ్చును. చివరికి భారతదేశ వృద్ధికి దోహదపడే యువ ఆవి ష్కర్తల గా విద్యార్థులు ప్రోత్సహించ బడతారు. సమగ్ర శిక్ష, ఎస్ సిఈ ఆర్ టి, నీతి ఆయోగ్, యూనిసెఫ్, విగ్యాన్ ఆశ్రమం సంయుక్తంగా అటల్ ల్యాబ్ లను సమర్థవంతంగా నిర్వహించడానికి ఈ శిక్షణ ఏర్పాటు చేశారు.

# డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారికి కీలక బాధ్యతలు

– అఖిల భారతీయ స్వర్ణకార సంఘం జాతీయ కార్యదర్శిగా ఎంపిక

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** స్వర్ణకారుల ఐక్యత, అభివృద్ధి, ఆరోగ్యం, సంక్షేమం కోసం అందిస్తున్న సేవలను డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారిని అఖిల భారతీయ స్వర్ణకార సంఘం జాతీయ కార్యదర్శిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ఎంపిక చేయడం జరిగిందని జాతీయ అధ్యక్షుడు యశ్‌పాల్ చౌహాన్,జాతీయ ప్రధాన కార్యదర్శి రాకేష్ కుమార్,జాతీయ ట్రెజరర్ మనోహర్ సింగ్ లుధ్రువీకరిస్తూగురువారంనియామక పత్రాన్ని పంపడం జరిగింది.డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారినైపుణ్యం,సహ కారాన్ని సేవలను గుర్తించి జాతీయ స్థాయిలో వారి సేవలను వినియోగించుకోవడం కోసం అఖిల భారతీయ స్వర్ణకార సంఘంలో జాతీయ కార్యదర్శిగా అవకాశం ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు.ఈ పదవికి ఆయన సరైన వ్యక్తి అని వారు వెల్లడించారు.ఈ సందర్భంగా డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి మాట్లాడుతూ అఖిల భారతీయ స్వర్ణకార సంఘం ప్రయోజనాల ను దృష్టిలో ఉంచు కొని పూర్తి స్థాయిలో అంకితభావం, నిబ ద్ధతతో సేవలు అందిస్తామని స్పష్టం చేశారు. స్వర్ణకారులు, దేశ ప్రయోజనం కోసం సంస్థలో విశ్వసనీయంగాసేవలు అందిం చడానికి అవకాశం ఇచ్చిన అఖిల భారతీయ స్వర్ణకార సంఘం



జాతీయ కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారిని ఏపి నుండి అఖిల భారతీయ స్వర్ణకార సంఘం జాతీయ కార్యదర్శిగా నియమించడం పట్ల స్థానిక స్వర్ణకార సంఘం నాయకులు,బిసి సంఘాల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

# శభాష్ గుర్రప్పగారిపల్లి

– వంద శాతం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం పూర్తి

– అభినందించిన చమర్తి జగన్ మోహన్ రాజు



**రాజంపేట,మేజర్‌న్యూస్ :** సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో 100 శాతం కార్యక్రమం పూర్తి చేసిన వీరబల్లి మండలం గుర్రప్పగారిపల్లి బూత్ కన్వీనర్ యం. రామకృష్ణంరాజు ను రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు శాలవాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శభాష్ గుర్రప్పగారి పల్లి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో 100 శాతం టార్గెట్ ను పూర్తి చేసినందుకు చాలా ఆనందంగా ఉందని, ఇదేస్ఫూర్తితోప్రతిఒక్కరూ టార్గెట్ నువేగంగా పూర్తిచేసిరాజంపేటనియోజకవర్గంను ముందంజలోనిలపాలనుఆయన తెలియజేశారు.

# పంచాయతీల పురోగతి పై వర్క్ షాప్



**పుల్లంపేట,మేజర్‌న్యూస్ :** పుల్లంపేట మండలం మండల పరిషత్ మీటింగ్ హాల్లో పంచాయతీ పురోగతి సూచిక పై వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది.మండల స్థాయి అధికారులకు,పంచాయతీ కార్యదర్శులకు, డిజిటల్ అసిస్టెంట్ లకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లకు మరియు ఏఎన్ఎం లకు స్థానిక పంచాయతీలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో సహకారం ఇచ్చేందుకు 2030 నాటికి గ్రామస్థాయిలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల అమలుకు సహకరించే విధంగా ప్రభుత్వం పంచాయితీ పురోగతి సూచిక 2.0 రూపొందించి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అందరూ మండల స్థాయి అధికారులతో పాటు మండల పరిషత్ కార్యాలయ ఏవో శ్రీధర్ రెడ్డి , టిఓ టి కే. ముత్తయ్య , మహేష్ , మండల సిబ్బంది పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ కరదీపికలు పంపిణీ

**నందలూరు,మేజర్‌న్యూస్ :** మండలంలోని నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగనపల్లి వెంకటరమణ రాష్ట్ర ప్రభుత్వంచే ఉపాధ్యాయులకు సరఫరా చేయబడిన కరదీపికలను గురువారం సాయంత్రం పంపిణీ చేశారు.6 నుంచి 10 తరగతులకు బోధించే అందరు ఉపాధ్యాయుల కొరకు పాఠశాల విద్యాశాఖ, రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ (ఎస్. సీ.ఈ.ఆర్.టి) మరియు సమగ్ర శిక్ష వారు ఉపాధ్యాయ కరదీపికలను రూపొందించి పాఠశాలలకు చేరవేసింది. ఇది ఉపాధ్యాయ వనరుగా విద్యార్థుల సామర్థ్య ఆధారిత బోధనకు అభ్యసనకు ఎంతగానో ఉపకరిస్తుందని వీటిని సద్వినియోగం చేసుకొని బాలల భవిష్యత్తుకు పాటుపడాలని గంగనపల్లి వెంకటరమణ ఉపాధ్యాయులను కోరారు.ఈ కార్యక్రమంలో గ్లోరీ కిరణ్ ఉజాల, శిల్పి ఆనందచారి, జీవీ ప్రసాద్ రావు, ఆర్ రమణమ్మ, గొంటుముక్కల వెంకటరమణ, గీత, జ్యోతి ప్రియా తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయ కరదీపికలు పంపిణీ చేస్తున్న ప్రధానోపాధ్యాయులు గంగనపల్లి వెంకటరమణ

# రైతులు,బీసీ సంఘాల సమక్షంలో ముసలికుంట నాగయ్య జన్మదిన వేడుకలు



– శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే,టిడిపి నాయకులు – మండీ కూలీలు,రైతులకు పెద్దఎత్తున అన్నదానం

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** టిడిపి బిసి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు,రజక సంఘాల రాష్ట్ర ఉపాధ్యక్షులు ముసలికుంట నాగయ్య టమోటో మార్కెట్ యార్డ్ యం.ఆర్.యం మండీలో రైతులు,బిసి సంఘాలు,రజక సంఘాలు,రైతులు సమక్షంలో ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.గురువారం మండీలో ఆత్మీయులు, అభిమానులు,శ్రేయోభిలాషులు మధ్య కేక్ కట్ చేసి పంచిపెట్టారు.రజక సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిమడుగు రామ్మూర్తి శాలువ,గజమాలతో సన్మానించారు.అలాగే పలు బిసి,కుల సంఘాల నాయకులు,రజక సంఘాల నాయకులు పుష్పగుచ్చాలు, పూలమాలలు,శాలువలతో సన్మానించారు.ఎమ్మెల్యే షాజహాన్ బాషా అందుబాటులో లేని కారణంగా చరవాణిలో నాగయ్యకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ముదిమడుగు రామ్మూర్తితో పాటు పలువురు కులసంఘాల నాయకులు మాట్లాడుతూ బిసిల అభివృద్ధి కోసం అట్టడుగు వర్గాల శ్రేయస్సుకి పరితపించే వ్యక్తి ముసలికుంట నాగయ్య అని పేర్కొన్నారు.ఆయన భవిష్యత్తులో మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని, కలియుగ ఆరాధ్య దైవం శ్రీవారి ఆశీస్సులు వారికి ఎల్లప్పుడు ఉండడంతోపాటు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలన్నారు.తెలుగుదేశం పార్టీలో బిసి నియోజకవర్గ అధ్యక్షులుగా,రజక సంఘాల సమగ్ర అభివృద్ధి కోసం ఆయన సహకారం అభినందనీయమని పేర్కొన్నారు.జన్మదిన వేడుకలు జరుపుకున్న ముసలికుంట నాగయ్య మాట్లాడుతూ తనపై అభిమానంతో తన పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు తెలిపారు.ఇదే అభిమానాన్ని భవిష్యత్తులోను అందించాలని ఆకాంక్షించారు.ఎమ్మెల్యే షాజహాన్ బాషా సహకారంతో పార్టీ ఆదేశాల మేరకు కార్యక్రమాల నిర్వహించడం జరుగుతోందని పేర్కొన్నారు.అలాగే రైతుల సహకారం ఇదేవిధంగా అందించాలని కోరారు.పార్టీలో బిసిల సేవలను గుర్తించి,మరిన్ని పదవులతో గౌరవించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు ముదిమడుగు రామ్మూర్తి,నాయి బ్రాహ్మణ సంఘం ప్రభాకర్,నాయకులు హొటల్ శంకర,కె.రామ్మూర్తితో పాటు నాయి బ్రాహ్మణ, వడ్డెర,యాదవ,వాల్మీకి,పాల ఏకరి,రజక సంఘాల నాయకులు,మహిళలు పెద్దఎత్తున రైతులు పాల్గొన్నారు.



# సత్యనారాయణపురం హౌసింగ్ కాలనీలో బలిజపల్లి గంగమ్మ తల్లి జాతర

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు మండల పరిధిలోని రెడ్డివారి పల్లి పంచాయతీ సత్యనారాయణపురం హౌసింగ్ కాలనీలో గురువారం శ్రీ బలిజపల్లి గంగమ్మ తల్లి జాతర అత్యంత వైభవోపేతంగా కమిటీ నిర్వాహకులు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణపురంలో కాలనీ నిర్మించిన తర్వాత నూతన ఆలయాన్ని నిర్మించి మొట్టమొదటిసారిగా జాతర నిర్వహించడం జరిగిందని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. అనంతరం హౌసింగ్ కాలనీ వాసులు మరియు ఇతర ప్రజానీకం శ్రీ గంగమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందడం జరిగింది. ఈ జాతర సందర్భంగా భక్తులకు ఆలయ నిర్వహకులు అన్నదాన ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ జాతర కార్య నిర్వాహకులు లేబాకు రవి, సంపూర్ణమ్మ, గొంటు శంకర్, తోట మణి, సిరియారపు అనిల్, అరవగిరి, అజయ్, సుబ్బు, రాజా, వాసు, చంద్రశేఖర్ రెడ్డి, వీరన్న భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకొని జాతరను సజావుగా సాగేలా అమ్మవారి సేవలో తరించారు. అనంతరం రెడ్డివారి పల్లి నివాసి, ప్రముఖ మీడియా పాత్రికేయులు, సాయి నాథ్ కేబుల్ నెట్వర్క్ అధినేత పంద్రా నాగేంద్రకు ఆలయ నిర్వాహకులు శాలువాతో సన్మానించి పూలమాలతో సత్కరించడం జరిగింది.



## గ్రామపంచాయతీ పురోగతి సూచిక,2.0 పై శిక్షణ

**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** గ్రామపంచాయతీ పురోగతి సూచిక 2.0 పై గురువారం ఒకరోజు మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించి నట్లు ఎంపీడీవో రామచంద్ర తెలిపారు.గ్రామపంచాయతీలఅభివృద్ధి పురోగతిపై పలు అంశాలపై చర్చించారు. గ్రామ పంచాయతీ ఆర్థిక ఆదాయాలు పెంచేందుకు తీసుకోవాల్సిన పలు అంశాలపై సభ్యులకు తెలియజేశారు. గ్రామ పంచాయతీలలో మౌలిక వసతులు అభివృద్ధి ప్రణాళిక పలు అంశాలపై చర్చించారు. శిక్షణ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్య దర్శులు ,అంగన్వాడీ సూపర్వైజర్లు, వెలుగు సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. అన్ని శాఖలలోఅభివృద్ధి సాధించినప్పుడే గ్రామ పంచాయతీ అభివృద్ధి సాధ్యమని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి కళిముల్లా బేగం, ఏపిఎం సంజీవరాజు, ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



# సమిష్టి కృషితో డిపోలను అభివృద్ధి పథంలో నడిపిద్దాం



– మేనేజర్లకు ఈయు గౌరవాధ్యక్షుడు నాగూర్ వలి పిలుపు

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** సమిష్టి కృషితో డిపోలను అభివృద్ధి పథంలో నడిపిద్దామని మదనపల్లి ఏపీఎస్ఆర్టీసీ 1,2 డిపో మేనేజర్లకు ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ మదనపల్లి 1,2 డిపోల గౌరవాధ్యక్షుడు ఎన్.నాగూర్ వలి (షోఆప్‌శీనా)పిలుపునిచ్చారు.ఇటీవలఈయు గౌరవాధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా గురువారం మదనపల్లి-1 డిపో మేనేజర్ ఎం.వెంకట రమణారెడ్డితో సమావేశమయ్యారు.ముందుగా మేనేజరుకి పుష్పగుచ్చం అందజేసి దుశ్శాలువతో నాగూర్ వలి ఘనంగా సన్మానించారు.ఇందులోభాగంగా మదన పల్లి-1 డిపోలోని గ్యారేజీలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు.డిపో అభివృద్ధికి చేపట్టవలసిన కార్యా చరణపై చర్చించారు.ఈ సందర్భంగా నాగూర్ వల్లి మాట్లాడుతూ డిపో సమస్యలను స్థానిక శాసనసభ్యులు ఎం.షాజహాన్ బాషా,రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.అదేవిధంగా ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో సీసీ రోడ్డు నిర్మాణాలను పూర్తి చేయడం,మరుగుదొడ్లను నిర్మించడం ఇంకా అభివృద్ధి పనుల కొరకు ప్రతిపా దనలను రూపొందించి తగినన్న నిధులు మంజూరయ్యే విధంగా చర్యలుతీసుకుంటానన్నారు.అదేవిధంగామేనేజర్ల సహకారంతో రెండు డిపోల అభివృద్ధి,ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలోరాష్ట్రఎంప్లాయిస్‌యూనియన్ ఆర్గనైజింగ్ సెక్రటరీఎన్.వి.కుమార్, అన్నమయ్యజిల్లా ఎం ప్లాయిస్ యూనియన్అధ్యక్షులు సీఏ బాబు, మదనపల్లి-1ఈయుడిపోసెక్రటరీ కె.ఈశ్వరప్ప, గ్యారేజ్‌ప్రెసిడెంట్ సెక్రెటరీ ఎస్.ఎంబాషా,జి.రాజశేఖర్,మాజీ డిపో కార్యదర్శి బీఎస్ ఆర్‌రెడ్డి,మహిళాసభ్యులుపి.శారద,జి.రత్నమ్మ, కె.అలియా ఈయుసభ్యులుటి.వి.రమణ,జీ.హెచ్‌బాబు,పీ. ఎం. రాజ, బీఎన్‌స్వామి,యు.రెడ్డెప్ప,జి.ఇస్మాయిల్,పీహెచ్ కేపీ బాబు,బి.మధు,ఎం.మధుకర్‌ఆర్టీసీకార్మికులు పాల్గొన్నారు.



# ఎంఎస్ఎం ఈ పార్కుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి

– ఈనెల మూడో శనివారం ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారించడం అనే ఇతివృత్తంతో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహణ – జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** అమరావతి లోని సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో పి-4, పాజిటివ్ పీపుల్ పర్సెప్షన్, ఎం ఎస్ ఎం ఈ పార్కులు, ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన, స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర, తదితర అంశాలపై గురువారం నాడు కలెక్టర్ శ్రీధర్ చామకూరి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. రాయచోటి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పి 4 కార్యక్రమంలో ఆగస్టు 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను మార్గదర్శులతో మ్యాప్ చేసే ప్రక్రియ జరుగుతోందని అన్నమయ్య జిల్లాలో గుర్తించ బడిన బంగారు కుటుంబాలను మార్గదర్శులతో మ్యాప్ చేసే ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలన్నారు. గ్రామ సభల నిర్వహణ బంగారు కుటుంబాల అవసరాల గుర్తింపు తదితర ప్రక్రియలను త్వరగా పూర్తిచేసి మ్యాప్ చేయాలన్నారు. జనాభా నిర్వహణపై ప్రభుత్వ విధానాన్ని తయారు చేసేందుకు ప్రజల నుండి తీసుకున్న అభిప్రాయాలను సమీక్షించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అన్నమయ్య జిల్లాలోని ఆరు నియోజకవర్గాలలో ఆరు ఎం ఎస్ ఎం ఈ పార్కుల ఏర్పాటుకు భూమి అవసరమైన నియోజక వర్గాలలో భూమి కేటాయింపు జరగాలన్నారు. ప్రపంచ బ్యాంకు చేయూతతో నిర్వహిస్తున్న ర్యాంప్ ప్రాజెక్టులో పెండింగ్ పనులనువెంటనే పూర్తి చేయాలన్నారు. రిజిస్ట్రేషన్ సేవలు పంచాయతీరాజ్‌సేవలు,రేషన్‌పంపిణీ,దీపం2.0, ఏపీఎస్ ఆర్టీసీ సేవలపై ప్రజల నుండి తీసుకున్న అభిప్రాయాలను సమీక్షించుకొని ప్రజలు సంతృప్తి చెందేలా సేవలందించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సేవలు ప్రభుత్వ పనులకు ఉపయోగకరంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జెన్ చాట్ బాట్ ప్రాజెక్టుకు సహకరించేలాచర్యలుచేపట్టాలని సిపిఓ ను ఆదేశించారు. ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన కార్యక్రమంలో పెండింగ్ ప్రాజెక్టులపై చర్యలు తీసుకోవాలని సాంఘిక సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు. ప్రతి నెల మూడో శనివారం జరిగే స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈనెల మూడో శనివారం ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతంచేయడంఅనేఇతివృత్తంతోస్వచ్ఛఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వ హిస్తున్నామని దీనికి అధికారులు అందరూ సిద్ధంగాఉండాలన్నారు.ప్రభుత్వకార్యాలయాలు పాఠశాలలు కళాశాలలో ప్లాస్టిక్ కాలుష్యంపై అవగాహన పెంచి ప్లాస్టిక్ వాడటానికి తగ్గించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధు సూదనరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్రస్వామి ఆలయ అసిస్టెంట్ కమీషనర్‌గా కస్తూరి నియామకం

- అసిస్టెంట్ కమీషనర్‌కు బాధ్యతలు ఇవ్వని ఈవో రమణారెడ్డి
- బాధ్యతల కోసం వీరభద్రస్వామి ఆలయంలో నిరీక్షణ
- గతంలో వచ్చిన అసిస్టెంట్ కమీషనర్ కు బాధ్యతలు ఇవ్వని వైనం



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి దేవాలయ అసిస్టెంట్ కమీషనర్‌గా కస్తూరిని ప్రభుత్వం నియమించింది. కస్తూరి గతంలో శ్రీ కాళహస్తి దేవాలయ అసిస్టెంట్ కమిషనర్ గా పనిచేశారు. గతంలో కడపలోని దేవదాయ శాఖ కార్యాలయంలో పనిచేశారు. ఈ మేరకు గురువారం నాడు కస్తూరి అసిస్టెంట్ కమిషనర్‌గా బాధ్యతలు తీసుకునేందుకు వీరభద్రస్వామిఆలయానికివచ్చారు. అప్పటికే విషయం తెలుసుకున్న ఈవో రమణారెడ్డి ఆలయం నుంచి వెళ్లిపోయారు. అన్నమయ్య జిల్లా ఏర్పడక ముందు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆలయంలో బాధ్యతలు నిర్వహించేవారు. కానీ జిల్లా ఏర్పడిన తర్వాత ఎగ్జిక్యూటివ్ స్థాయి నుంచి అసిస్టెంట్ కమిషనర్ స్థాయికి పెరిగింది. కానీ ప్రస్తుతం ఆలయంలో సీనియర్ అసిస్టెంట్ స్థాయి వ్యక్తే ఈవోగా బాధ్యత లు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ప్రభుత్వంఅసిస్టెంట్ కమిషనర్ ను వీరభద్ర స్వామి ఆలయానికి నియమించింది.ప్రభుత్వ నియమాకాన్ని ప్రస్తు తం ఉన్న ఈవో వ్యతిరేకించి అసిస్టెంట్ కమిషనర్‌కు బాధ్యతలు ఇవ్వకుండా వెళ్లిపోయి వచ్చిన అధికారిని అవమానం పరిచారని పలువురు అంటున్నారు. బాధ్యతలు స్వీకరించడానికి వచ్చిన అసిస్టెంట్ కమిషనర్ కస్తూరి ఆల యంలో ఎవ్వరు లేకపోవడంతో ఆలయం లోనే నిరీక్షించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. అంతే కాకుండా గతంలో కూడా వచ్చిన అసిస్టెంట్ కమిషనర్లను కూడా బాధ్యతలు ఇవ్వకుండా వెళ్లిపోయిన సంఘటనలు ఉన్నాయని చెప్పవచ్చును. ఆలయ స్థాయి పెరిగిన కూడా తక్కువ క్యాడర్ ఉన్న అధికారులు పనిచేస్తామంటే దేవదాయ శాఖ అధికారులు ఎలా ఒప్పుకుం టారే వారికే తెలియాలి. ఈ సందర్భగా అసిస్టెంట్ కమిషనర్‌గా వచ్చిన కస్తూరి మీడియాతో మాట్లాడుతూ శ్రీ కాళహస్తి దేవాలయంలో అసిస్టెం టీ కమిషనర్‌గా పనిచేస్తూ బదిలీపై రాయచోటి శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో అసిస్టెంట్‌కమిషనర్‌గా వచ్చా నని తెలిపారు. కానీ ఇక్కడ పరిస్థితులు సరిలేనని తెలిపారు. అసిస్టెంట్ కమిషనర్ స్థాయి వ్యక్తి బదిలీపై వస్తేఇక్కడఉన్నఈవో కలవకుండా వెళ్లిపోవడంతోచాలాబాధ అనిపించిందన్నారు.

## పంచాయతీ పురోగతిపై శిక్షణ కార్యక్రమం



**చిన్నమండెం మేజర్‌న్యూస్ :** ఎంపీడీవో కార్యాలయంలో గురువారం పంచాయితీ పురోగతిపై ఒకరోజు సూచన కార్యక్రమం ఎంపీడీవోరామచంద్రఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల స్థాయి పంచాయతీ సెక్రెటరీ సచివాలయ సిబ్బందితో ఆయన మాట్లాడుతూ గ్రామాలలో చేయవలసిన పనులపై వర్షాల వల్ల ఇంకుడు గుంతలపై అధికారులకు ఆయన సూచనలు సలహాలు ఇచ్చినట్లు అధికారులు తెలిపారు ఎంఈఓశివనాయక్ పంచా యతీ సెక్రెటరీ సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు

## పంజం సుకుమార్ రెడ్డి పెద్దకర్మకు హాజరైన ముక్కా రూపానంద రెడ్డి



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు మండలం అనంతరాజుపేట తూర్పుపల్లి గ్రామానికి చెందిన వ్యవసాయ శాఖ సలహా మండలి మాజీ చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి పెద్దకర్మ కార్యక్రమానికి ఈరోజు రైల్వే కోడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి పంజం సుకుమార్ రెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి అర్పించి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమినాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రభుత్వం నిర్ణయించిన ధరకే అమ్మండి

విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ చంద్రశేఖర్



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలో గురువారం విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఎరువులు మందుల దుకాణాలపై దాడులు చేసి, తనిఖీలు నిర్వహించారు. ములకలచెరువు, బురకాయలకోటలలో నిర్వహిస్తున్న దుకాణాలలో రైతులకు ఎరువులు, క్రిమి కీటక మందులను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు విక్రయింపులు, స్టాక్ బోర్డు వివరాలు, ఎలాంటి మందులు విక్రయిస్తున్నారు, అనే విషయాలపై ఆరా తీశారు. అమ్మకాలు జరిపినప్పుడు రైతులకు బిల్లులు సరఫరా చేస్తున్నారా అనే విషయాలపై కూడా వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా తిరుపతికి చెందిన విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ చంద్రశేఖర్, అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం ఏడిఏ ఎల్లప్ప,ములకలచెరువు మండల వ్యవసాయ అధికారిని స్రవంతిలు మాట్లాడుతూ గత నాలుగు రోజుల నుండి రాష్ట్రంలో విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎరువులు క్రిమి కీటక మందుల షాపులపై దాడులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన దర్లకే ఎరువుల అమ్మకాలు చేపట్టాలని, దుకాణంలో ఉన్న ఎరువుల పట్టిక వివరాలను స్టాక్ బోర్డుపై పొందుపరచడం వంటివి చేపట్టడం, రైతులకు ఎరువులు క్రిమి కీటకాల అమ్మకాల బిల్లులను అందించడం, నాణ్యమైన ఎరువులు క్రిమి కీటక మందులు అమ్మకాలు జరపడం వంటివి చేయని దుకాణాలను సీజ్ చేస్తున్నట్లు తెలిపారు. రైతులు కూడా కొనుగోలు చేసిన ఎరువులు క్రిమికేటక మందులకు సంబంధించిన బిల్లులను తప్పకుండా తీసుకోవాలని, అదేవిధంగా గడువు ముగిసిన ఎరువులు క్రిమి కీటకాల మందులను కొనుగోలు చేసేటప్పుడు చూసుకోవాలని తెలిపారు. ఎరువులు క్రిమికీటకాల అమ్మకాల విషయంలో ఏవైనా ఇబ్బందులు కలిగినా, ఎరువులు ఇవ్వకపోయినా, బిల్లులు ఇవ్వకపోయినా దుకాణాదారులపై మండలంలోని వ్యవసాయ అధికారికి, లేదా విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులకు తెలియజేయాలని తెలిపారు. రైతులకు పంపిణీ చేసే ఎరువుల వివరాలను రికార్డులలో పొద్దుపరిచి రైతుల ఆధార్ కార్డు నమోదు చేయడం, బయోమెట్రిక్ పొందడం వంటివి దుకాణా దారులు తప్పనిసరిగా చేపట్టాలని తెలిపారు. విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారుల వెంట రాయచోటి చెందిన ఏవో టెక్నికల్ పవన్‌కుమార్,సిబ్బందికృష్ణ కుమార్, భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి పాలనలోనే పేదలకు న్యాయం

దాసరిపల్లి జయచంద్రరెడ్డి



**పెద్దతిప్పసముద్రం /కురబలకోట, మేజర్ న్యూస్ :** పెద్దతిప్పసముద్రం మండలంలోని మదుమూరు గ్రామం అమున్దారుని పల్లి గ్రామం మరియు కురబలకోట మండలం అంగళ్లు టౌన్‌లో తంబళ్లపల్లె నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి దాసరిపల్లి జయచంద్ర రెడ్డి అనంతరం డోర్ టు డోర్ కార్యక్రమంలో దాసరిపల్లి జయచంద్ర రెడ్డి సుపరిపాలనలో తొలి అడుగు" పేరిట ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని కరపత్రాలతో ఇంటింటికి వెళ్లి జనం బాట పట్టి.. ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. సమస్యలనూ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలు ప్రభుత్వం నుండి అందుతున్న సంక్షేమ పథకాలపై సంతృప్తి వ్యక్తం చేస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తంబళ్లపల్లె నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు కావలసిన అన్ని సౌకర్యాలు, వసతులతో పాటు రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం అభివృద్ధి కూడా వేగవంతంగా చేస్తున్నామని, ఒకవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధితో రాష్ట్రం వేగంగా ముందుకు వెళుతుందని, ఒక ఏడాదిలో తాము చేసిన పథకాలను నిరుపేదలకు పింఛన్లు, ఇండ్లు, గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఇంకా మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం,18 సంవత్సరాల పైబడిన మహిళలకు నెలకు 1500 రూపాయలు చొప్పున, నిరుద్యోగ భృతి, కుట్టు మిషన్లు, ఇలా ఎన్నో పథకాలను ప్రజల కోసం తీసుకు వచ్చామని, అలాగే గ్రామాల్లో పలు మౌలిక సదుపాయాలు రహదారులు త్రాగునీరు భవిష్యత్తులో అన్ని హామీలతో పాటు ప్రజలకు సంక్షేమం దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా, రాష్ట్రం అభివృద్ధి చెందేలా



పాలన ఉంటుందని అందుకు ప్రజలందరూ సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సురేంద్ర,మస్తాన్‌రెడ్డి, శివారెడ్డి,బూత్ ఇన్చార్జిలు,యూనిట్ ఇంచార్జులు,మండల పార్టీ అధ్యక్షులు, కెఎస్ఎస్ సభ్యులు, కార్యకర్తలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు డోర్ టు డోర్ కార్యక్రమం

మండల టిడిపి అధ్యక్షులు భాను గోపాల్ రాజు

**వీరబల్లి ,మేజర్ న్యూస్ :** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకే కూటమి ప్రభుత్వం డోర్ టు డోర్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు మండల టిడిపి అధ్యక్షులు ఎం భానుగోపాల్ రాజు పేర్కొన్నారు. రాజంపేట పార్లమెంటు అధ్యక్షుడు, అసెంబ్లీ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో వీరబల్లి మండలంలో గురువారం పలు గ్రామాల్లో సుపరిపాలనకు తొలి అడుగు ఇంటింటికి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. మండల టిడిపి అధ్యక్షులు ఏం. భానుగోపాల్ రాజు ఓదివీడు కస్పా, మట్లి పెద్దూరు, బోడుమల్ రెడ్డి గారి పల్లి, వడ్డేపల్లి, పెదివీడు హరిజనవాడ, రాగి మాను దీన్నే పల్లె తదితర గ్రామాల్లో స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సుపరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని తెలియజేశారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం ఏడాదిలో చేసిన సంక్షేమ అభివృద్ధిని ప్రజలకు వివరిస్తున్నామని చెప్పారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు అవకాశం ఏర్పడుతుందని ఆయన పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు ఇప్పటికీ అందని కుటుంబ వివరాలను కూడానమోదుచేసేందుకుఈకార్యక్రమంఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. కార్యక్రమంలో మట్లి, సంఘం వాళ్ళపల్లి,సర్పంచ్‌లునాగార్జునచారి, రామా ంజనేయులు, సీనియర్ నాయకులు నాగభూషణం నాయుడు, ఎం



.సుధాకర్,భాస్కర్‌రాజు,ధర్మారెడ్డి,ఈశ్వర్ రెడ్డి, రాంప్రసాద్ నాయుడు, చంద్రబాబు నాయుడు, వెంకట రాం ప్రసాద్‌శ్రీనివాసులు ,శ్రీరాములు,చలపతి, రామకృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి ,గురువర్ధన్ రెడ్డి ,చిన్నమ్మరాజు, శంకరయ్య, వెంకటరమణ,రాజేంద్ర, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలి

– ప్రాథమిక విద్యాభివృద్ధికి పాటుపడాలి – నాయకత్వ లక్షణాలపై ముగిసిన శిక్షణ





**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** నాయకత్వ లక్షణాలను పెంపొందించుకొని ప్రాథమిక విద్యాభివృద్ధికి కృషి చేయాలని డైట్ సీనియర్ లెక్చరర్ మడితాటి నరసింహారెడ్డి సూచించారు. అర్చన కళాశాలలో జిల్లాలోని 280 మంది మోడల్ ప్రాథమిక పాఠశాలల, ఉన్నత ప్రధానోపాధ్యాయులకు గత నాలుగు రోజుల నుండి నిర్వహించిన శిక్షణ గురువారంతో ముగిసింది. ఈ ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ తరగతికి ఒక ఉపాధ్యాయుడు కేటాయించడం వలన నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించడానికి మోడల్ ప్రాథమిక పాఠశాలలు తోడ్పడుతాయన్నారు. నూతనంగా ఏర్పడిన ఈ మోడల్ ప్రాథమిక పాఠశాలలకు మౌలిక సదుపాయాలను కల్పించుకుని విద్యార్థులలో అభ్యసన ఫలితాలను అభివృద్ధి చేయాలన్నారు. కమిషనర్ ఆదేశాల మేరకు ఉపాధ్యాయులను సమన్వయం చేసుకొని తల్లిదండ్రుల సహకారంతో ఈ పాఠశాలల్లో ప్రవేశాల సంఖ్యను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో అర్చన కళాశాలల కరస్పాండెంట్ మదన్ మోహన్ రెడ్డి, అసిస్టెంట్ ఏ ఎం ఓ సమీముల్లా, వ్యాయామ ఉపాధ్యాయుల జిల్లా కార్యదర్శి వీరాంజనేయులు, మాస్టర్ ఫెసిలిటేటర్స్, మోడల్ ప్రాథమిక పాఠశాలల, ఉన్నత ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క పోలీసు ఆరోగ్య పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలి

**రాజంపేట, మేజర్‌న్యూస్:** పోలీస్ శాఖలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరు ఆరోగ్య పరీక్షలు తప్పనిసరిగా చేయించుకొని ఆరోగ్యవంతులుగా ఉండాలని రాజంపేట ఏఎస్ పి మనోజ్ రామనాథ్ హెగ్డే తెలిపారు. జిల్లా ఎస్పీవీ విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా పోలీసుల ఆరోగ్య పరీక్షలకు చేపట్టిన హెల్త్ క్యాంపులో భాగంగా గురువారం రాజంపేట ప్రభుత్వాసుపత్రిలో పోలీసులకు సమగ్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రాజంపేట ఏఎస్పీ మనోజ్ రామనాథ్ హెగ్డే ఐపీఎస్ హాజరై పోలీసులకు పలు సూచనలు సలహాలుఇచ్చారు. ఈసందర్భంగాఏఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం సేవలు అందించే పోలీసులుఆరోగ్యంఅత్యంతకీలకమని ఉద్ఘటించారు. విధి నిర్వహణలో ఒత్తిడి, సమయపాలన లేకపోవడం వంటి కారణాలవల్ల పోలీసులు తమ ఆరోగ్యంపై తగ్గిన శ్రద్ధ పెట్టలేకపోతున్నారని ఆయన అన్నారు. ఈ హెల్త్ చెకప్ కార్యక్రమం





ద్వారా పోలీసులు తమ ఆరోగ్య స్థితిని తెలుసుకొని, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవడానికి వీలవుతుందని తెలిపారు. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం, పౌష్టికాహారం తీసుకోవడం, వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉండాలని పోలీసులకు సూచించారు.

# ఆర్వో ప్లాంట్ స్థాపన కొరకు సహాయం



**సుండుపల్లె మేజర్ న్యూస్ :** సుండుపల్లి మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు తాగునీటి ద్రాహం తీర్చడానికి ఆర్వో ప్లాంట్ నిర్మాణంకొరకుపాఠశాల పూర్వపు విద్యార్థి రామ జగదీష్ 5016 రూపాయలు అందించిన అలాగే డాక్టర్ రాఘవ రావు కుమార్తె అనురాధ కూడా 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని ప్రధానోపాధ్యాయురాలికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ప్రజాదర్బార్ కార్యక్రమంలో మంత్రి మండిపల్లి

**చిన్నమండెం మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం అందించే అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల గురించి ఇంటింటికి తెలియజేయండి. గురువారం రోజు ఉదయంరాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు తన స్వగ్రామం బోరెడ్డిగారిపల్లి లో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి తక్షణమే అక్కడికక్కడేఅధికారులకు ఫోన్ చేసి సకాలంలో సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొంతమంది అధికారులు, నేతలు ప్రజలు మంత్రికి దుశాలవలు పుష్పగుచ్ఛంతో సత్కరించి సన్మానించారు.



# తోతాపురి రైతు లకు నష్టపరిహారం వెంటనే అందించి ఆదుకోవాలి

### లీగల్ సర్వీసెస్ కమిటీ మాజీ సభ్యులు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి డిమాండ్



**రాయచోటి రూరల్, మేజర్ న్యూస్ :** అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో మామిడి కాయల వ్యాపారులు,మండీల నిర్వాహకులు, జ్యూస్ ఫ్యాక్టరీలు యాజమాన్యాలు సిండికేట్ గా ఏర్పడి జ్యూస్ ఫ్యాక్టరీలు మామిడి పల్ప్ కు వినియోగించే తోతాపురి మామిడి ధరలు పతనానికి కృత్రిమంగా సృష్టించడంతో గిట్టుబాటు ధర లేక పోవడమే కాదు, కనీసం కోత కూలిలకు, రవాణా ఖర్చులకు కూడా డబ్బులు రాకపోవడంతో రైతులు మామిడి కాయలు చెట్లలోనే పండిపోయి రాలిపోయి నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని రాయచోటి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ మాజీ సభ్యులు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో తోతాపురి మామిడి సాగు విస్తీర్ణం, దిగుబడి ఆధారంగా ఏ మేరకు నష్టం వాటిల్లిందో అధికా రులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపరిహారం నిర్ణయిం చాలని ఆయన కోరారు. గతంలో 2002, 2018 సంవత్సరాలలో నాడు ఏర్పడిన కరువుతో ఎండిన మామిడి తోటల దృశ్యాలు మరిచి పోకముందే నేడు వ్యాపార వర్గాల కుట్రలతో మామిడి ధరలు పడిపోవడం తో తన చిన్న పిల్లలా పెంచిన మామిడి తోటలు, భవిష్యత్తు తరాల బతుకులకు ఆదాయం ఇస్తూ ఆధారంగా ఉంటుందనేఆశలనుచంపేస్తూ తన చేజేతులా నరికేస్తూన్న రైతుల దీనస్థితిని ప్రభుత్వాలు కళ్ళతో మాత్రమే కాదు, హృదయంతో చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మామిడి కాయల మండిల,జ్యూస్ ఫ్యాక్టరీ యాజమాన్యాల సిండికేట్ కుట్రలతో పడిపోయిన ధరలు కారణంగా రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధరను ప్రభుత్వం తరపున రూ 4 లు మరియు జ్యూస్ ఫ్యాక్టరీల తరపున రూ 8 రూపాయలు తక్కువ మొత్తం ప్రకటించడంతో తోతాపురి మామిడి కాయల ధరలు పాతాళానికి చేరినాయాని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు.రాష్ట్రంలో ఏకఛత్రాధిపత్యంగా ఉన్న ప్రైవేటు జ్యూస్ ఫ్యాక్టరిలకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం రంగంలో ఫ్యాక్టరీలు నెలకొల్పే భాద్యతలు ప్రభుత్వం చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగే వ్యవసాయ మార్కెట్ యార్డులలో మామిడి కాయల అమ్మకాలు, కోను గోలులు వేలం పాట ద్వారా నిర్వహించి బందిపోటుల్లా వ్యవరిస్తున్న వ్యక్తిగత మండీలను తక్షణం చూపించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారంఏ ఫ్యాక్టరీవారురూ8-00 లు చోప్పున ఇవ్వ లేదని, ప్రభుత్వం తరపున ఇచ్చే రూ 4-00 లు ఇప్పటికీ ఏ రైతులకు ఇవ్వడం జరగ లేదని, ప్రభుత్వం ఇచ్చిన హామీ మొత్తం రూ12 లు వెంటనే రైతులకు అందించాలని ఆయన డిమాండ్ చేశారు.అంతేకాకుండా మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కిమ్ అమలు చేయలేని, గిట్టుబాటు ధర కల్పించలేని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని చెడ్డపేరు తెచ్చు కోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని ముదురు తోటలు సంరక్షణ కోసం ప్రభుత్వం నిధులు తక్షణం మం జూరు చేయాలని, జ్యూస్ ఫ్యాక్టరీలు,మండీల నిర్వ హణకు, మామిడి తోటలు కాపాడడానికి ప్రభుత్వం ప్రత్యేక మార్గదర్శకాలు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఆదే సమయంలో మామిడి రైతులతో చైతన్య సదస్సులు, సమావేశాలు ఏర్పాటు చేయాలని,రైతుల్లో నిబిడీకృతమైన నిరాశ, నిస్పృహలను తోలగించి రైతులతో పాటు మామిడి చెట్ల ప్రాణాలు కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం నెలకొన్న వర్షాభావం, అలుముకు ంటున్న కరువు ఛాయలు నేపథ్యంలో పండ్ల తోటలు కాపాడడానికి నీటి రవాణా ఖర్చులకు ముందస్తుగా యుద్ధప్రాతిపదికన నిధులు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే రైతుల కష్టాలు, నష్టాలు గురించి ప్రభుత్వాల దృష్టి తీసుకెళ్ళి ఒత్తిడి చేయడానికి అన్ని స్థాయిల్లోని ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీలు, అన్ని పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు, హక్కుల సంఘాలు, అన్ని వర్గాల ప్రజలు స్పందించి ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.అదే విధంగా రైతులు ఎవరు అధైర్య పడవద్దని, మనో నిబ్బరంగా ఉండి, సంఘటితంగా ఉండి రైతు హక్కుల కోసం ధైర్యంగా పోరాడుదామని, ఎట్టిపరిస్థితుల్లోనూ మామిడి తోటలు నరికివేయవద్దని, మన ప్రాణంగా భావించే మామిడి తోటలు ప్రాణాలతో కాపాడుకొందా మని ఆయన విజ్ఞప్తి చేశారు. రైతులు కష్టకాలంలో ఉన్నారని,రైతులనుభిక్షగాడుగా బావించోద్దని, సమాజానికి ఆహారం సృష్టించి ప్రాణాలతో కాపాడే రక్షకుడుగా చూడాలని, రాజకీయ రణరంగంలో పావుగా వాడుకోవద్దని ఆయన వేడుకొంటున్నట్లు ఆయన తెలిపారు.

# బాబు షూరిటీ పై ప్రజల్లో లేదు గ్యారెంటీ

### కూటమి ప్రభుత్వంపై చంద్రబాబు నాయుడు పై ధ్వజమెత్తిన రాజంపేట ఎమ్మెల్యే



**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** సుండుపల్లి మండలం ఆరెమ్మ దేవస్థానం ప్రాంగణంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అసత్య ప్రచారాలపై బాబు షూరిటీ పై ప్రజల్లో లేదు గ్యారెంటీ అని అనువాదిస్తూ వైయస్సార్ సిపి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మేరకు మండల కన్వీనర్ రామస్వామి రెడ్డి రైతు విభాగ అధ్యక్షుడు ఆరం రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైయస్సార్ సమగ్ర సమావేశానికి అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, రాజంపేట నియోజకవర్గ పరిశికురాలు అనీషా రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ రామస్వామి రెడ్డి, ఆరం రెడ్డి, రెహమాన్ ఖాన్, శివ శంకర్ రెడ్డిలు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలు అనుగుణంగా పరిపాలన కొనసాగించిన నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని నవరత్నాలు అను సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి నిర్దిష్ట కాలంలో అమలు చేసిన ఏకైక నాయకుడని ప్రజల సమస్యలను దగ్గర నుండి చూచి వారి సమస్యలకు అనుగుణంగా పరిపాలన కొనసాగించిన నాయకుడు జగన్మోహన్ రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం మాదిరిగా సూపర్ సింగ్స్ పథకాలను ప్రవేశపెట్టి గాలికొదిలేసిన ఘనత మాకు ప్రభుత్వానికి గాని మా నాయకులకు గాని లేదని అన్నారు. అనంతరం రాజంపేట నియోజకవర్గం పరిశుకురాలు అనీషా రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత ఓటమి ప్రభుత్వం హాస్టల్లో భోజనంలో బొద్దింకలు పడిన జగన్మోహన్ రెడ్డిని నిందించడం విడ్డూరంగా ఉందని, మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించడానికి బంగారుపాళ్యం మార్కెట్ యార్డ్ కి వస్తున్న జగన్మోహన్ రెడ్డి సభకు రైతులు హాజరు కాకూడదని పోలీసులతో ఆకాంక్షలు విధించిన నాయకుడు చంద్రబాబు నాయుడు అని, అమ్మ ఒడి పథకాన్ని హేతుమార్చి అమ్మకు వందనం పేరుతో పేద విద్యార్థుల కడుపు కొట్టడం కూటమి ప్రభుత్వానికి చెల్లుబాటు అవుతుందని ఆరోపించారు. అనంతరం రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్నాథరెడ్డి మాట్లాడుతూ బాబు షూరిటీ పై ప్రజల్లో గ్యారెంటీ లేదని సూపర్ సిక్స్ పథకాలు అంటూ ప్రజలను మభ్య పెట్టడం తప్ప ప్రజలకు మేలు చేసింది ఏమీ లేదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలనే పేరు మార్చి చెప్పుకొని పరిపాలన కొనసాగించడమే తప్ప చేసింది ఏమీ లేదని 40 సంవత్సరాల అనుభవం ఉందని చెప్పుకోవడం తప్ప ఆంధ్ర రాష్ట్రంలో అభివృద్ధి చేసింది శూన్యమని ముఖ్యమంత్రి అంటే రాష్ట్రంలో ఉన్న ఐదు కోట్ల మంది ప్రజలకు ముఖ్యమంత్రినని ఏదో టిడిపి నాయకులకు కార్యకర్తలకు కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి కాదని ఆంధ్రప్రదేశ్లో ఉన్న ప్రజలందరుని సమానంగా చూసే నైతిక బాధ్యత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు ఉందని అన్నారు.

# హాస్టల్ భవనంపై విచారణకు ఆదేశం

**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన సుండుపల్లెలో నీ బి సి బాలుర వసతి గృహం భవనం పై విచారణకు ఆదేశిస్తూ రాష్ట్ర బి సి సంక్షేమ శాఖ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. సుండుపల్లె మండలానికి చెందిన భాజపా మాజీ కిసాన్ మోర్చా జోనల్ ఇంచార్జి వెంకటరామ రాజు సుండుపల్లె అప్పన్న కుంట ప్రభుత్వ స్థలంలో అక్రమంగా మండలంలోని చెరువు కింద పల్లెకు చెందిన టి శివారెడ్డి భవనం నిర్మించి తిరిగి ప్రభుత్వ బి సి బాలుర వసతి గృహానికి అద్దెకు ఇచ్చారని పిర్యాదు చేశారు.ప్రభుత్వ స్థలంలో నిర్మించిన భవనాన్ని స్వాధీనం చేసుకుని ఇప్పటి వరకు తీసుకున్న అద్దె ను రికవరీ చేయాలని రాష్ట్ర బి సి సంక్షేమ శాఖ మంత్రి,రాష్ట్ర కార్యదర్శి,బిసి సంక్షేమ డైరెక్టర్,అన్నమయ్య జిల్లా కలెక్టర్,రాజంపేట సబ్ కలెక్టర్ లతో పాటు భాజపా రాష్ట్ర అధ్యక్షులకు పిర్యాదులు పంపారు.దీనిపై వెంటనే విచారణ చేపట్టాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్ ను ఆదేశిస్తూ బి సి సంక్షేమ శాఖ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

# విద్యుత్ ఘతానికి వ్యక్తి మృతి



**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు మండలం నాగిరెడ్డి పల్లి మేజర్ పంచాయతీ లోని ఎగువ కుమ్మరి పల్లి చెందిన యల్లటూరి రామ కృష్ణ రాజు పొలం లో అడవి పందులు రాకుండా ఉండాలని కరెంటు సరఫరా తీశారు. అది గమనించకుండా కాలకృత్యాలు తీర్చుకొవాలని వెళ్లిన మార్రెం సుబ్రమణ్యం (64) అనే వ్యక్తి గురువారం సాయం కాలం మృతి వాత పడ్డారు. అది తెలుసుకున్న గ్రామస్తులు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంజరిగింది. సంఘటనా స్థలానికి వచ్చిన పోలీస్ కు అబులెన్సు పిలిచి భూతిక కాయం ను పంచనామా నిమిత్తం రాజంపేట ప్రభుత్వ హాస్పిటల్ కు పంపండం జరిగింది అని , కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు పోలీస్ వారు తెలిపారు.

# జీఓ నెంబర్ 36 అమలుకై మునిసిపల్ కార్మికుల భారీ ర్యాలీ

### - యుటిఎఫ్, ప్రజానాట్యమండలి విభాగాల సంపూర్ణ మద్దతు



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె ఐదవ రోజుకు చేరుకున్న సందర్భంగా బి.కొత్తకోటలో నగర పంచాయతీ కార్యాలయం ముందు సమ్మె కొనసాగింపు జరిగింది.దిగువ బస్టాండ్ నుండి జ్యోతి బస్టాండ్ సర్కిల్ మీదుగా బైపాస్ రోడ్ నుండి తిరిగి పంచాయతీ ఆఫీస్ వరకు భారీ ర్యాలీ చేపట్టారు.ఈ సమ్మెకు ముఖ్యఅతిథిగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.రామాంజులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు 36 ఇచ్చి 17 నెలల పాటైన అమలు చేయడంలో నిర్లక్ష్యం తగదని ప్రభుత్వాన్ని కోరారు.నిత్యం విషవాయువులతో సహవాసం చేస్తూ అనేక వ్యాధులు బారిన పడుతూ తమ పిల్లలను చదివించలేక అద్దెలు కట్టుకోలేక పెరిగిన ధరలతో సరైన తిండి తినలేక పోషకాహార లోపం తో బాధపడుతూ అనేక వ్యాధిగ్రస్తులై ఇబ్బందులు పడుతున్న మున్సిపల్ కార్మికుల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధతో ఇప్పటికైనా పని గంటలు పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని పనిభారం తగ్గించాలని,గత సమ్మె కాలపు అమలు చేయాలని,ఆప్కాస్ లో కొనసాగిస్తూ కనీస వేతనం 26,000 ఇచ్చేంతవరకు సమ్మె ఆగదని పేర్కొన్నారు.మున్సిపల్ కార్మికుల సమ్మెకు తమ వంతు సహకారాన్ని ఇస్తామని సమగ్ర శిక్ష ఉద్యోగులు నరసింహలు,రమణ,శ్రీనివాసు లు తెలిపారు. యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి నీలేష్,గ్రామ పంచాయతీ కార్మకుల జిల్లా ప్రధాన కార్యదర్శి యస్.సురేంద్రబాబు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు వేతనం తీసుకునేటప్పుడు గౌరవ వేతనం కలవారని, సంక్షేమ పథకాలు పొందేటప్పుడు ప్రభుత్వ ఉద్యోగులమని చెప్పడం ప్రభుత్వం యొక్క ద్వంద్వ వైఖరి అర్థమవుతుందని వెంటనే షరతులు లేని సంక్షేమ పథకాలు ఇచ్చి




మున్సిపల్ కార్మికులను ఆదుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ శ్రీనివాసులు, ప్రధానకార్యదర్శిశివశంకర్,మండల కార్యదర్శి కోశాధికారి వెంకటేష్, వెంకటరమణ, గోపాల్,శివ, రామాంజులమ్మ, భారతమ్మ,అంజమ్మ,శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.